2 రోజుల డిన్నర్‌కు 6.25 కోట్లు!

- మిస్ వరల్డ్ పోటీల్లో ప్రభుత్వ ఖర్చు ఇది
- చౌమహల్లా ప్యాలెస్‌లో విందు.. సచివాలయంలో హై టీ
- ప్లేట్ భోజనం రూ.లక్షగా ఆరోపణలు
- సోషల్ మీడియాలో విమర్శల వెల్లువ

Tender No	Name of the Work	Department name	Amount
1038/MW/C1/2025-9 & 1038/MW/C1/2025-5	Providing **Dinner** and event Management works at **Chowmahalla Palace & Dr. B.R. Ambedkar Telangana Secretarait** to the Miss World Contestants on the event of 72nd Miss World Festival in Telangana	DEPARTMENT OF TOURISM - TELANGANA	**Rs. 6.25 Crs**

హైదరాబాద్, జూన్ 21(నమస్తే తెలంగాణ): ఇటీవల జరిగిన మిస్‌వరల్డ్ పోటీల సందర్భంగా అందాల భామల విందు కోసం రాష్ట్ర ప్రభుత్వం భారీ మొత్తంలో ఖర్చు చేసిందనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఓవైపు 'దివాలా' మాటలు మాట్లాడుతున్న ప్రభుత్వం మరోవైపు మిస్ వరల్డ్ పోటీల సందర్భంగా అందాల భామలకు కేవలం రెండు రోజుల డిన్నర్‌కు ఏకంగా రూ.6.25 కోట్లు ఖర్చు చేసినట్టు తెలిసింది. చౌమహల్లా ప్యాలెస్, రాష్ట్ర సచివాలయంలో విందు కోసం ఈ మొత్తాన్ని ఖర్చు చేసినట్టు సమచారం. దీనికి సంబంధించి పర్యాటక శాఖ టెండర్లు పిలిచిన సర్క్యులర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నది. ఈ సర్క్యులర్ ప్రకారం మిస్‌వరల్డ్ పోటీదారులకు చౌమహల్లా, తెలంగాణ సచివాలయంలో డిన్నర్, ఈవెంట్ మేనేజ్‌మెంట్ పనుల కోసం రూ.6.25 కోట్లకు టెండర్లను పిలిచింది. మిస్‌వరల్డ్-2025 ఈవెంట్‌లో భాగంగా అందాల భామలకు మే 13న చౌమహల్లా ప్యాలెస్‌లో, మే 18న సచివాలయంలో ప్రభుత్వం విందు ఏర్పాటుచేసింది. చౌమహల్లా ప్యాలెస్‌లో విందుకు సీఎం రేవంత్‌రెడ్డితోపాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల కుటుంబాలూ హాజరయ్యాయి. ఇక్కడ భోజనం కోసం ఒక్కో ప్లేట్‌కు రూ.లక్ష చెల్లించినట్టు ఆరోపణలు ఉన్నాయి. దీన్ని ఖండించిన పర్యాటకశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చౌమహల్లా ప్యాలెస్‌లో ప్లేట్ భోజనం ఖరీదు కేవలం రూ.8,200 మాత్రమేనని వెల్లడించారు. కానీ రెండు డిన్నర్ల కోసం రూ. 6.25 కోట్లు ఖర్చు చేశారంటే ప్లేట్ ఖరీదు లక్ష అన్న ఆరోపణలు నిజమేననే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇక మే 18న అందాల భామలు సచివాలయాన్ని సందర్శించారు. సీఎంతోపాటు ఈ కార్యక్రమానికి పలువురు మంత్రులు, ఐఏఎస్, ఐపీఎస్, ఇతర ఉన్నతాధికారుల కుటుంబాలు హాజరయ్యాయి. ఇక్కడ వారికి భోజనం కూడా పెట్టలేదు కానీ హై-టీ ఇచ్చారు. తెలంగాణ ప్రత్యేక వంటకాలు చకినాలు, మురుకులు ఇలా ఇతర వంటకాలను ఏర్పాటుచేశారు. ఈ విధంగా రెండు ఈవెంట్ల కోసమే పర్యాటక శాఖ రూ.6.25 కోట్లు ఖర్చు చేసిందని, 25 రోజులపాటు జరిగిన ఈవెంట్‌లో ఇంకెన్ని కోట్లు ఖర్చు చేసిందో అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వాస్తవానికి ముందు నుంచే మిస్ వరల్డ్ ఈవెంట్ నిర్వహణపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఓవైపు ప్రభుత్వం దివాలా తీసిందని మొత్తుకుంటూనే మరోవైపు వందల కోట్లు ఖర్చు చేసి అందాల పోటీలు నిర్వహించడం అవసరమా అనే విమర్శలు వ్యక్తమయ్యాయి. అయితే ప్రభుత్వం మాత్రం ఖర్చు కేవలం రూ. 27 కోట్లు మాత్రమేనని పేర్కొంది.

విమర్శల వెల్లువ..

అందాల భామలకు చౌమహల్లా ప్యాలెస్, సచివాలయంలో భోజనం కోసం ప్రభుత్వం రూ. 6.25 కోట్లు ఖర్చు చేయడంపై పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సోషల్ మీడియాలో నెటిజన్లు ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్నారు. ప్రజలకు పథకాలు అమలు చేసేందుకు పైసలు లేవు గానీ అందాల భామలకు కోట్లకు కోట్లు పెట్టి విందులు ఇచ్చేందుకు మాత్రం పైసలున్నాయా? అని ప్రశ్నిస్తున్నారు. ఒక్కో ప్లేట్‌కు రూ. లక్ష పెట్టాల్సిన అవసరం ఏంటని నిలదీస్తున్నారు.

ఒక టీచర్.. ఒక విద్యార్థి!

నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం హున్యా నాయక్‌తండా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఒక టీచర్ ఉండగా, ఆరుగురు విద్యార్థులు చదువుతున్నారు. శనివారం ఒక్క విద్యార్థే హాజరు కాగా టీచర్ పాఠాలు బోధిస్తుండగా 'నమస్తే తెలంగాణ' క్లిక్‌మనిపించింది.

అత్యవసరం ఏదైనా డయల్ 112

అన్ని ఎమర్జెన్సీ సేవలకు ఒకే నంబర్

హైదరాబాద్, జూన్ 21 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఎమర్జెన్సీ నంబర్లన్నీ ఒకే గొడుకు కిందకు వచ్చాయి. ఇక మీదట 112 నంబర్‌కు డయల్ చేసి అన్ని రకాల అత్యవసర సేవలను పొందవచ్చు. ఈ నంబర్‌ను అమల్లోకి తెచ్చినట్లు శనివారం ప్రభుత్వం వెల్లడించింది. పోలీస్ (100), అగ్నిమాపక సేవలు (101), అంబులెన్స్ (108), మహిళల భద్రత (181), బాలల సంరక్షణ (1098), విపత్తు నిర్వహణ (1077) తదితర అత్యవసర సేవలన్నీ 112 నంబర్ ద్వారా లభ్యమవుతాయి. అత్యవసర సమయంలో 112కి డయల్ చేయగానే జీపీఎస్ ద్వారా ట్రాక్ చేసి నేరుగా సేవలను అందజేస్తారు. ప్యానిక్ బటన్‌ని గట్టిగా నొక్కితే ఆండ్రాయిడ్ ఫోన్ నుంచి 112 నంబర్‌కు నేరుగా కాల్ వెళ్తుంది.

5 గంటలపాటు ప్రణీత్‌రావు విచారణ

మళ్లీ సోమవారం రావాలని సిట్ ఆదేశం

హైదరాబాద్, జూన్ 21 (నమస్తే తెలంగాణ): ఫోన్ల ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావును శనివారం సిట్ అధికారులు 5 గంటలపాటు ప్రశ్నించారు. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విచారణ కొనసాగింది. మళ్లీ సోమవారం విచారణకు హాజరుకావాలని ఆయనను ఆదేశించారు. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు కూడా సోమవారం సిట్ ఎదుట హాజరుకానున్నారు.

ఎడ్‌సెట్ ఫలితాల్లో అమ్మాయిల హవా

- తొలి ర్యాంకు సాధించిన వీ గణపతి శాస్త్రి..
- 96.38% క్వాలిఫై.. ఆగస్టులో కౌన్సెలింగ్

హైదరాబాద్, జూన్ 21 (నమస్తే తెలంగాణ) : రెండేండ్ల బీఈడీ కోర్సులో ప్రవేశాలకు నిర్వహించిన టీజీ ఎడ్‌సెట్ ఫలితాలు శనివారం విడుదలయ్యాయి. మాసాబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో చైర్మన్ వీ బాలకిష్టారెడ్డి ఫలితాలు విడుదల చేశారు. ఈ సారి 96.38% అభ్యర్థులు క్వాలిఫై అయ్యారు. ఈ ఫలితాల్లో అమ్మాయిలు సత్తాచాటారు. 30,944 మంది అభ్యర్థులు క్వాలిఫై కాగా, వీరిలో 25,220 మంది అమ్మాయిలే ఉన్నారు. అబ్బాయిలతో పోల్చితే అమ్మాయిలు 4.5రెట్లు ఎక్కువగా క్వాలిఫై అయ్యారు. హైదరాబాద్‌కు చెందిన వీ గణపతి శాస్త్రి 126 మార్కులతో స్టేట్ టాపర్‌గా నిలిచాడు. టాప్ 10 ర్యాంకుల్లో 7 ర్యాంకులు అబ్బాయిలే కైవసం చేసుకున్నారు. ఆగస్టులో సీట్ల భర్తీ కోసం వెబ్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు.

ఫలితాల వివరాలిలా..

	అబ్బాయిలు	అమ్మాయిలు	ట్రాన్స్‌జెండర్లు	మొత్తం
రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు	7,217	31,536	1	38,754
పరీక్షకు హాజరైన వారు	5,801	26,304	1	32,106
క్వాలిఫై అయిన వారు	5,723	25,220	1	30,944
క్వాలిఫై అయిన వారి శాతం	98.66	95.88	100	96.38

టాపర్లు వీరే..

ర్యాంకు	పేరు	మార్కులు
1	వీ గణపతి శాస్త్రి	126.83
2	జీ శరత్‌చందర్	121.78
3	కే నాగరాజు	121.31
4	పీ శారద	118.75
5	ఏ నిఖిత	116.68
6	జే శివజ్ఞాని	115.72
7	పీ రాము	115.59
8	బీ ప్రణవి	113.93
9	జే శివనాగేశ్వర్	113.40
10	ఎన్ సాయికుమార్	113.31

పోలీస్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వాలి

- అన్ని విభాగాల్లో 20 వేల ఉద్యోగాలను భర్తీచేయాలి
- జీవో 46ను తొలగించాలి
- లాంగ్‌జంప్ తగ్గించాలి
- రేవంత్ రెడ్డి సర్కార్‌కు పోలీస్ ఉద్యోగార్థుల డిమాండ్

హైదరాబాద్, జూన్ 21 (నమస్తే తెలంగాణ): పోలీస్‌శాఖలోని అన్ని విభాగాల్లో ఉన్న ఖాళీలను భర్తీ చేసేందుకు తక్షణమే 20 వేల పోస్టులతో ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వాలని పోలీస్ ఉద్యోగాల నిరుద్యోగ జేఏసీ ప్రతినిధులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఏటా ఉద్యోగ నోటిఫికేషన్లు ఇచ్చి, నిరుద్యోగులను ఆదుకుంటామని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. ఆ తర్వాత నిరుద్యోగులను నమ్మించి గొంతుకోసిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఉద్యోగ నోటిఫికేషన్లు వేయాలని డిమాండ్ చేస్తూ ఇందిరాపార్క్ వద్ద నిర్వహించిన విద్యార్థి నిరుద్యోగ మహాగర్జన విజయవంతమైందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 18 నెలలవుతున్నా ఒక్క పోలీస్ ఉద్యోగం భర్తీ చేయలదేని విమర్శించారు. నోటిఫికేషన్‌లో వయోపరిమితిని 35 ఏండ్లకు పెంచాలని కోరారు. అలాగే జీవో నంబర్ 46ను పూర్తిగా రద్దుచేసి, లాంగ్‌జంప్‌ను 3.8 మీటర్లకు తగ్గించాలని కోరారు. లేకుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చూపిస్తామని జేఏసీ ప్రతినిధులు ఆకాశ్, శంకర్, కల్యాణ్, శింబునాయక్, సైదులు, లోకేశ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

మీ పిల్లల స్కూల్‌బస్ సేఫేనా?

- ఫిట్‌నెస్ పరీక్షలు చేయించుకోని 3,377 బస్సులు
- రోడ్లమీద తిరుగుతున్నయా? తుక్కుకు వెళ్లాయా?
- రాష్ట్రమంతా పెద్దఎత్తున అన్‌ఫిట్ స్కూల్ బస్సులు
- నామమాత్రంగానే రవాణాశాఖ అధికారుల తనిఖీ

హైదరాబాద్, జూన్ 21 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో చాలా స్కూల్ బస్సులు ప్రమాదకరంగా మారాయి. 33 జిల్లాల పరిధిలో 25,953 ప్రైవేట్ స్కూల్ బస్సులు ఉండగా వాటిలో 22,576 బస్సులకు ఫిట్‌నెస్ పరీక్షలు చేసినట్టు రవాణాశాఖ లెక్కలు చెప్తున్నాయి. పరీక్షలు చేయించుకోని స్కూల్ బస్సులు 3,377 ఉన్నట్టు అధికారులు తెలిపారు. ఆ బస్సులు రోడ్లపై తిరుగుతున్నాయా? తుక్కుకు వెళ్లాయా? అనేది అధికారులకు స్పష్టతలేదు. ఫిట్‌నెస్‌లేని బస్సులను తుక్కుకు పంపించామని పలు పాఠశాలల యజమానులు చెప్తున్నారు. కానీ మిగిలిన బస్సుల సంగతి ప్రశ్నార్థకంగా మారింది. ఒక్కో జిల్లాలో సగటున 100 బస్సులు ఫిట్‌నెట్ పరీక్షలు చేయించుకోలేదని అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో తమ పిల్లల స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్ ఉందో లేదో అని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు మాత్రమే రవాణాశాఖ అధికారులు తనిఖీలు చేయడం కాకుండా నిరంతర పర్యవేక్షణపై దృష్టి సారించాలని డిమాండ్ చేస్తున్నారు. ఫిట్‌నెస్ లేని బస్సులు ఎక్కువ సంఖ్యలో ఉన్నాయని రవాణా శాఖ అధికారులే చెప్తున్నారు. అలాంటి బస్సుల పరిస్థితిని తెలుసుకునేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని చెప్పారు. సిబ్బందిని పాఠశాలల వద్దకు పంపించి తనిఖీలు చేస్తామని ఓ ఉన్నతాధికారి వెల్లడించారు.

పాఠమెలా చెబుతున్నారు!

విద్యాబోధనపై టీచర్ల చేత తనిఖీలు ■ బడుల్లో వసతులపైనా నివేదికలు

హైదరాబాద్, జూన్ 21 (నమస్తే తెలంగాణ) : టీచర్లు పాఠాలెలా చెబుతున్నారు.. వసతులెలా ఉన్నాయన్న విషయాలపై విద్యాశాఖ ఆరా తీయనున్నది. రాష్ట్రంలో 1.11లక్షల మంది టీచర్లు పనిచేస్తున్నారు. వీరిలో 2 శాతం అంటే 2వేల మంది టీచర్లు మొత్తం 24,146 బడుల్లో తనిఖీలు చేపట్టనున్నారు. మార్గదర్శకాలను పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ శనివారం విడుదల చేశారు. త్రైమాసిక, వార్షిక పర్యటన షెడ్యూల్ ప్రకారం తనిఖీలు నిర్వహించాల్సి ఉంటుంది. ఈ తనిఖీల కోసం ప్రత్యేకంగా ఫార్మాట్, చెక్‌లిస్టును ఉపయోగించాలని సూచించింది. మూడు నెలలకు 50 పాఠశాలలను తనిఖీ చేయాల్సి ఉంటుంది. ఈ తనిఖీల్లో పాఠ్యాంశాలు, లెస్సన్‌ప్లాన్‌ల పరిశీలనపై ప్రత్యేక దృష్టిపెడతారు. గ్రంథాలయాలు, ప్రయోగశాలలు, సహపాఠ్య కార్యక్రమాలు, స్పోర్ట్స్, డిజిటల్ ఎడ్యుకేషన్, పీఎం పోషణ్, ఆరోగ్య తనిఖీలు, టాయిలెట్లు, తాగునీరు, ప్రహరీలు, విద్యుత్తు, ఆడిటోరియం, ఆటస్థలాలు, యూనిఫారాలు, పాఠ్యపుస్తకాలు, నోటుబుక్స్ పంపిణీ పరిస్థితి, ఫలితాలు, పాఠ్యప్రణాళికల అమలును పర్యవేక్షిస్తారు.

విద్యుత్తు ఉద్యోగులకు 2% డీఏ

హైదరాబాద్, జూన్ 21 (నమస్తే తెలంగాణ) : విద్యుత్తు ఉద్యోగులు, పెన్షనర్లకు కరువుభత్యం(డీఏ) మంజూరు చేసినట్టు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. డీఏను 1.944% పెంచాలని నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. శనివారం ప్రజాభవన్‌లో సహచర మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి విద్యుత్తు ఉద్యోగులకు డీఏను ప్రకటించి ప్రసంగించారు. పెంచిన డీఏ విద్యుత్తు ఉద్యోగులతోపాటు, పెన్షనర్లు, అర్టిజన్లకు కూడా వర్తిస్తుందని వెల్లడించారు. ఈ నిర్ణయంతో డీఏ 14.074% నుంచి 16.018శాతానికి పెరుగుతుందని తెలిపారు. పెంచిన డీఏ ఈ ఏడాది జనవరి నుంచి అమల్లోకి వస్తుందని పేర్కొన్నారు.

'పీడీ యాక్ట్‌తో దీర్ఘకాల నిర్బంధం సరికాదు'

హైదరాబాద్, జూన్ 21 (నమస్తే తెలంగాణ): సారాతో ప్రజారోగ్యం దెబ్బతినడంతోపాటు సమాజానికి నష్టం వాటిల్లుతుందని హైకోర్టు ఆందోళన వ్యక్తంచేసింది. అక్రమ సారా తయారుచేసేవారిపై పీడీ చట్టాన్ని ప్రయోగించడం సబబేనని తేల్చిచెప్పింది. అయితే, పీడీ యాక్ట్ పేరుతో నిందితులను ఎక్కువ కాలం నిర్బంధంలో ఉంచడం సరికాదని పేర్కొన్నది. అక్రమ సారా కేసులో ధరావత్ ధన్‌సింగ్ అనే వ్యక్తిని పీడీ యాక్ట్ కింద పోలీసులు నిర్బంధంలో కొనసాగించడాన్ని సవాల్ చేస్తూ ఆయన భార్య దాఖలు చేసిన హెబియస్ కార్పస్ పిటిషన్‌పై జస్టిస్ మౌసమీ భట్టాచార్య, జస్టిస్ బీఆర్ మధుసూదన్‌రావు ధర్మాసనం విచారణ జరిపింది. నిందితుడిని దీర్ఘకాలంపాటు నిర్బంధంలో కొనసాగించరాదని, అతనిపై ఉన్న అన్ని కేసులపై డిసెంబర్ 31లోగా దర్యాప్తు పూర్తిచేయాలని పోలీసులను ఆదేశించింది.

UNANIMOUS MEGA BLOCK BUSTER



సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
10.30,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

సుదర్శన్ 35-ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 6.00 PM
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.30,10.00
అర్జున్ -కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
తారాకరామ - కాచిగూడ 2.15,9.00
మల్లిభార్జున - కూకట్‌పల్లి 11.15,2.45,6.30,9.00
ఏషియన్ జ్యోతి -ఆర్.సి.పురం 10.45,2.15,5.45,9.15
ఏషియన్ సూపర్ - బాలాపూర్ 11.00,2.15,6.00,9.15
కోణార్క్- దిల్‌సుఖ్‌నగర్ 10.45,2.30,6.15,9.45
అలంకార్-లంగర్‌హౌస్ 10.45,2.00,5.45,9.00
ముకుంద్ -మేడ్చల్ 10.45.2.15.5.45.9.15

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 9.00,9.15,10.30,12.20,1.00,3.40,4.00,7.00,7.20,7.45,10.25,10.40
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 9.35,1.15,4.20,7.20,11.00
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 9.30,12.30,4.05,4.35,7.35,11.10
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 9.25,10.45,1.05,4.20,7.20,10.40,11.00
PVR నెక్టస్ మాల్ - కూకట్‌పల్లి 9.20,10.25,12.30,1.00,4.10,6.50,7.25,10.15,11.05
PVR గలేరియా - పంజాగుట్ట 9.30,11.00,1.10,3.30,7.00,7.20,10.40,11.00
PVR పీవీఆర్ - ఎర్రమంజిల్ 9.25,10.35,1.05,4.05,7.20,10.40,11.00
PVR పీవీఆర్ - మూసారంబాగ్ 9.30,11.00,12.50,4.10,7.15,10.35,10.55
PVR ప్రెస్టిజ్ ప్రైమ్ - గచ్చిబౌలి 10.25,1.20,4.05,7.25,11.05
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 9.20,1.00,4.10,7.25,10.40,11.00
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 10.35,1.15,3.35,7.15,10.55
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 9.40,1.20,3.40,7.25,11.05
Cinepolis లులు మాల్ - కూకట్‌పల్లి 9.20,11.00,12.45,4.05,7.20,11.05 PM
Cinepolis CCPL - మల్కాజ్‌గిరి 9.20,12.50,1.50,4.50,7.30,10.45PM
Cinepolis డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 9.20,10.00,12.50,1.55,4.05,7.25,11.10PM
Cinepolis మంత్రామాల్ - అత్తాపూర్ 9.10,10.00,12.20,2.20,4.05,7.30,11.15 PM
Cinepolis సుధ - శాలిబండ 9.15,12.20,4.10,7.00,7.30,11.20 PM
Cinepolis టీఎస్ఆర్ - కొంపల్లి 9.10,10.00,10.30,12.20,4.05,6.50,7.10,7.30,10.35,11.10 PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 9.20,10.20,12.55,4.30,7.10,10.10,10.50 PM
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 9.35,10.00,12.45,3.40,7.10,7.20,10.40,11.00, తమిళ్: 7.00,10.40
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 9.20,12.55,3.55,7.00,10.40
INOX సత్వనెక్లిస్ మాల్ - కవాడిగూడ 9.25,1.00,4.15,6.40,7.10,10.20,10.50
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 9.25,10.00,1.05,4.00,7.10,10.20,10.50
AMB ఎఎంఆర్ - మౌలాలి 10.00,11.00,12.10,1.00,2.45,3.50,5.30,6.30,7.30,9.15,10.15,11.10
AMB ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 8.45,12.00,12.15,3.30,3.35,6.50,7.00,10.20,10.25
AMB ఎఎంబి - గచ్చిబౌలి 9.15,9.25,9.35,9.45,11.55,12.35,3.25,3.40,3.50,6.40,6.55,7.10,10.15,10.25
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,12.30,4.00,7.30,11.00
మీరజ్ సినిమాస్ - ఐడీఏఎల్ 10.40,2.20,4.40,6.00,9.40,10.40
మీరజ్ సినిమాస్ - చందానగర్ 10.40,2.20,4.30,6.00,9.40,10.40
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.00,1.30,4.20,7.25,11.00
లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.00,1.30,4.20,7.25,11.00
NOVATME ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్ 8.45,9.00,12.30,3.45,6.15,7.15,10.30 PM
NOVATME ప్లాటినమ్ - గచ్చిబౌలి 8.45,9.00,9.30,12.30,3.45,7.15,10.30 హిందీ: 6.30 PM
ఎంక్యూబ్ - అత్తాపూర్ 9.30,9.55,12.00,1.00,3.30,3.50,4.20,7.00,7.10,7.25,10.30,10.50
ఏషియన్ సినీ స్క్వేర్ - ఉప్పల్ 9.35,9.55,12.00,12.15,1.00,3.30,3.45,4.15,7.00,7.15,7.25,10.25,10.35,10.45 PM
ఎం.జె.ఆర్ - నారపల్లి 9.35,9.55,12.00,1.00,1.20,3.30,7.00,7.10,7.25,10.25,10.35 PM
జీపీఆర్ - కూకట్‌పల్లి 9.00,12.30,4.00,7.30,11.00
ఏషియన్‌రాధిక - కాప్రా 9.20,12.30,1.15,3.45,4.00,7.15,7.30,10.55
సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 9.30,9.55,11.45,1.00,3.15,4.00,4.20,6.45,7.25,9.45,10.15,10.50
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్ 10.40,2.20,6.00,9.40
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 10.45,11.00,2.15,5.45,6.15,9.15PM
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 9.25,10.20,12.50,1.35,4.15,4.35,7.40,7.45,11.10,11.15,11.15
షా కాంప్లెక్స్ - చింతల్ 10.45,11.00,2.30,6.00,6.15,9.30 PM
టివోలి - సికింద్రాబాద్ 8.30,12.00,3.30,7.10,10.50 PM
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 10.30,2.15,4.00,7.00,10.40 PM
సినీమార్జ్ - ఆర్.సి.పురం 9.35,9.55,12.15,12.35,1.00,3.40,4.00,4.15,7.05,7.25,7.30,10.30,10.35,1.50
జెపీ ఎ/సి - చందానగర్ 9.30,1.00,4.15,7.25,10.35

వెంకటరమణ పద్మావతి-కాచిగూడ 11.00,6.00,9.45
సాయిరంగ 70-మియాపూర్ 11.00,2.30,6.00,9.30
బిఆర్ హైటెక్ 70 -మాదాపూర్ 10.30.2.15.6.00.9.45
మైత్రి విమల్ 70 -బాలానగర్11.10,2.55,6.45,10.30
శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.00,9.30
భుజంగ 70 -జీడిమెట్ల 11.00,2.15,6.00,9.15
సుష్మ 70 -వనస్థలిపురం 10.45,2.15,5.45,9.30
విజేత 70-బోరబండ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ 70-సికింద్రాబాద్ 11.00,2.10,6.00,9.10
ఏషియన్ స్పర్శ 70 -కాటేదాన్11.00,2.15,6.00,9.05
రాజ్యలక్ష్మి -ఉప్పల్ 10.45,2.15,5.45,9.15
వైజయంతి 70-నాచారం 10.45,2.00,5.45,9.00
SKS ఈశ్వర్ 70 -అత్తాపూర్ 11.00,2.30,6.00,9.45
SKS శివశక్తి 70 -కాప్రా 11.00,2.30,6.00,9.30
తాళ్ళూరి కాంప్లెక్స్ 70 - ఇసిఎల్ 11.00,2.30,6.00,9.30
సెల్వేషన్ కాంప్లెక్స్ 70- బైరతాబాద్ 11.00,2.30,6.30,9.45
రామకృష్ణ 70 ఎ/సి- ఎబిడ్స్ 11.00,2.30,6.00,9.15
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 10.45,2.30,6.15,10.00
శ్రీరాములు 70 - మూసాపేట్ 7.15,11.00,2.30,6.30,10.00
గోకుల్ 70 - ఎర్రగడ్డ 11.00,2.30,6.00,9.30
మహాలక్ష్మి కాంప్లెక్స్ -కొత్తపేట 11.00,2.30,6.15,10.00
శ్రీరమణ 70- అంబర్‌పేట్ 10.45,2.15,5.45,9.15
ఎఎల్ఎస్ శ్రీదేవి 70-చిలకలగూడ11.00,2.30,6.00,9.30
జగదాంబ 70-ఘట్‌కేసర్ 11.30,2.45,6.30,9.40
శ్రీలక్ష్మీ కళామందిర్-అల్వాల్ 11.15,2.30,6.15,9.30
SVM సంగీత 70 -ఆర్.సి.పురం 11.00,2.30,6.15,9.30
SVM యాదగిరి 70-సంతోష్‌నగర్ 11.00,2.30
శ్రీప్రేమ 70-తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
గణేష్ 70 -శంషాబాద్ 10.30,2.15,6.00,9.30
కృష్ణ 70-అలియాబాద్ 10.45,2.15,6.15,9.15
రాఘవేంద్ర 70-జీడిమెట్ల 11.00,2.30,6.00,9.30
సంతోష్ 70-ఇబ్రహీంపట్నం 11.00,2.15,6.00,9.15
వెంకటేశ్వర 70 -గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00

వరంగల్
పీవీఆర్ ఎస్2 సినిమాస్ - వరంగల్
ఏషియన్ జెమిని - వరంగల్
రాధిక - వరంగల్
ఏషియన్ శ్రీదేవి మాల్ - హన్మకొండ
అశోక - హన్మకొండ
భవాని - భూపాలపట్నం
దేవి - జనగాం
ఏషియన్ మునుంటి - మహబూబాబాద్
జయశ్రీ - నర్సంపేట్
జయ డీలక్స్ - పరకాల
ఉర్వశి - భూపాలపల్లి
రామకృష్ణ - తొర్రూర్
బాలాజి - ములుగు
సూర్య కె.ఎం - నెక్కొండ
ఐబికె - చేర్యాల
మహాలక్ష్మి - స్టేషన్ ఘన్‌పూర్
శాంతి - మరిపెడ

ఖమ్మం
శ్రీనివాస - ఖమ్మం
తిరుమల - ఖమ్మం
ఉదయభాస్కర్ - భద్రాచలం
పూర్ణ - కొత్తగూడెం
వెంకటేశ్వర - పాల్వంచ
బాలాజి - సత్తుపల్లి
లక్ష్మీ శ్రీనివాస - మధిర
సీతారామ - మునుగూరు
కళాంజలి - ఎల్లందు
లక్ష్మీ శ్రీనివాస - అశ్వరావుపేట

కరీంనగర్
ఏషియన్ స్క్వారైజ్ - కరీంనగర్
ముక్తా శ్రీనివాస - కరీంనగర్
ఎస్‌వీసి ప్రతిమ - కరీంనగర్
శివ - కరీంనగర్
శ్రీరామ - జగిత్యాల
ఉర్వశి - గోదావరిఖని
సాయి కృష్ణ - మెట్‌పల్లి
సుధరాజ్ - సిరిసిల్లా
సంగీత - పెద్దపల్లి
శివరామకృష్ణ - వేములవాడ
అన్నపూర్ణ - జమ్మికుంట
అన్నపూర్ణ - హుజూరాబాద్
లక్ష్మీ - కోరుట్ల
శ్రీరామ - సుల్తాబాద్
ఎస్ఆర్ సినిమాస్ - మంథని

ఆదిలాబాద్
సరోజ్ కాంప్లెక్స్ - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
ఎస్‌వీసి గోల్డ్ - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
రామకృష్ణ - బెల్లంపల్లి
మహాసంద - లక్సెట్టిపేట్
వెంకటరమణ - సిర్పూర్‌కాగజ్‌నగర్
కమల - బైంస
పిక్చర్ హౌస్ - ఆసిఫాబాద్

మెదక్
ఏషియన్ సాయిరత్న - మెదక్
బాలాజి - సిద్దిపేట
సితార - సంగారెడ్డి
మహేశ్వరి - జహీరాబాద్
సాయి డీలక్స్ - నర్సాపూర్
మహేశ్వరి - సదాశివపేట
యాదగిరి - గజ్వేల్

మహబూబ్‌నగర్
పీవీటీ తిరుమల - మహబూబ్‌నగర్
సాయి బాబా - షాద్‌నగర్
వెంకటేశ్వర - వనపర్తి
ఎస్‌వీసి మల్టీప్లెక్స్ - గద్వాల్
శ్రీ రమణ - నాగర్‌కర్నూల్
అశోక - కల్వకుర్తి
మనోహర్ - నారాయణపేట
సాయిరాం - అచ్చంపేట
శ్రీదేవి - కొత్తకోట
శ్రీనివాస - జడ్చర్ల
వెంకటేశ